ANDHRA JYOTI, 19th May, 2017



లైబ్రరీ వద్ద పరుచుకున్న పచ్చదనం

ట్రాక్టర్ నగర్‌లో పరుచుకున్న పచ్చదనం

డ్రిప్, తుంపెర సేద్యం పరికరాల ద్వారా నీటి సరఫరా..

# ఆహా! ఏమి ఆహ్లాదం..

గార్లదిన్నెకు 5 కిలోమీటర్ల దూరంలో ట్రాక్టర్ నగర్ (దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రాల శిక్షణ, పరిరక్షణ కేంద్రం) ఉంది. ఈ సంస్థను కేంద్ర ప్రభుత్వం 1983లో ఐదెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసింది. వ్యవసాయానికి సంబంధించిన ప్రతి పరికరాన్నీ ఇక్కడ పరిశీలించి, పరీక్షించిన తర్వాతే మార్కెట్‌లో అమ్మడానికి అనుమతిస్తారు. ఇక్కడ యంత్రాల పనితీరు, వాటి ఉపయోగం తదితర అంశాలపై డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇస్తారు.

**పరుచుకున్న పచ్చదనం**

ట్రాక్టర్ నగర్‌లో మొదట్నుంచీ మొక్కల పెంపకం, పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రారంభంలో నాటిన మొక్కలు నేడు వృక్షాలై, నీడనిస్తున్నాయి. పచ్చదనం పెంపునకు ప్రత్యేక సిబ్బందిని నియమించి, పర్యవేక్షిస్తున్నారు. డ్రిప్, తుంపెర పరికరాలను వినియోగిస్తూ పచ్చదనాన్ని పెంపొందిస్తున్నారు. ట్రాక్టర్ నగర్‌కు వచ్చే వారు ఇక్కడి పచ్చదనాన్ని చూసి, మంత్రముగ్ధులవుతున్నారు.

" ఎండ తీవ్రతకు జిల్లా అంతటా ఎడారిని తలపిస్తోంది. పెద్ద వృక్షాలు సైతం ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో గార్లదిన్నె సమీపంలోని ట్రాక్టర్ నగర్.. పచ్చదనంతో అలరారుతోంది. ఎటుచూసినా పరిచిన తివాచీలా దర్శనమిస్తోంది. పెద్ద పెద్ద చెట్లు, పచ్చని గడ్డితో చల్లగా, ప్రశాంతతకు నిలయంగా మారింది. తీవ్ర కరువు పరిస్థితుల్లోనూ ఉన్న నీటినే డ్రిప్, తుంపెర సేద్యం పరికరాల ద్వారా అందిస్తూ.. పచ్చదనాన్ని పెంపొందిస్తున్నారు అక్కడి ఉద్యోగులు, సిబ్బంది. "

గార్లదిన్నె...



గర్ల్స్ హాస్టల్ వద్ద పచ్చదనం నిండిన గార్డెన్



రోడ్డుకిరువైపులా పెరిగిన చెట్లు

**మొక్కల పెంపకానికి ప్రధాన్యం..**

ట్రాక్టర్ నగర్‌లో వ్యవసాయ పరికరాల పరిశీలనతోపాటు దేశంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. మొక్కల పెంపకానికి ప్రాధాన్యమిస్తున్నాం. కోనసీమలో ఎక్కడ చూసినా పెద్దపెద్ద చెట్లు, పచ్చదనం కనిపిస్తుంది. కరువుకు నిలయమైన అనంతలో కూడా పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం.



- పీపీ రావు,
డైరెక్టర్,
టాకర్‌నగర్



రోడ్డుకిరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు